క్లుప్తంగా

ప్లే స్కూల్‌ను సందర్శించిన ఎమ్మెల్సీ కవిత

భువనగిరి: పట్టణంలోని వేద ప్లే స్కూల్‌ను బుధవారం ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి ఆటలు ఆడారు. విద్యార్థులకు విద్యతో పాటు ఆటల కోసం తప్పనిసరిగా సమయాన్ని కేటాయించాలని పాఠశాల యాజమాన్యానికి సూచించారు. అనంతరం ఆమెను పాఠశాల నిర్వాహకులు సన్మానించారు.

దరఖాస్తులతో కాలయాపన

యాదగిరిగుట్ట : కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు సంక్షేమ పథకాలు అమలు చేయకుండా దరఖాస్తుల పేరుతో కాలయాపన చేస్తుందని ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో ప్రజా పాలన పేరుతో దరఖాస్తులు తీసుకున్నారని..సమగ్ర సర్వే పేరుతో మరోసారి.. ఇప్పుడు జాబితాలో పేర్లు రానివారిని మళ్లీ దరఖాస్తూలు చేసుకోవాలని చెప్పి ప్రజలను మోసం చేస్తుందన్నారు. ప్రభుత్వం వద్ద సమగ్ర సమాచారం ఉన్నప్పటికీ పేద ప్రజలను మోసం చేయడానికే దరఖాస్తులు తీసుకుంటున్నారని విమర్శించారు.

రామానందతీర్థకు నివాళి



స్వామి రామానందతీర్థ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎస్‌ఆర్‌టీఆర్‌ఐ చైర్మన్

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని జలాల్‌పురంలో గల స్వామి రామానందతీర్థ గ్రామీణ సంస్థ(ఎస్‌ఆర్‌టీఆర్‌ఐ)లో బుధవారం స్వామి రామానందతీర్థ వర్ధంతి నిర్వహించారు. సంస్థ ఆవరణలో ఉన్న ఆయన కాంస్య విగ్రహానికి ఎస్‌ఆర్‌టీఆర్‌ఐ చైర్మన్ డాక్టర్ ఎన్.కిషోర్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. రామానందతీర్థ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు సాయిలక్ష్మి, వైఎస్‌చక్రవర్తి, అధ్యాపకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

దుండగులను శిక్షించాలి

భువనగిరి : మండలంలోని తుక్కాపురం గ్రామంలో సమాధులు కూల్చిన దుండగులను శిక్షించాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కొండమడుగు నర్సింహ, జిల్లా కార్యదర్శి అన్నంపట్ల కృష్ణ డిమాండ్ చేశారు. మండలంలోని తుక్కాపురం గ్రామంలో కూల్చిన సమాధులను బుధవారం కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం నాయకులు పరిశీలించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు దుబ్బ లింగం, మాజీ ఎంపీటీసీ నల్లమాసు సత్యానారాయణ,మాజీ సర్పంచ్ నోముల పద్మ,మాజీ ఉపసర్పంచ్ ముంత సతీష్, పురుషోత్తం, మహేష్, చంద్రయ్య, లింగస్వామి, శేఖర్, అశోక్ పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ ఫాసిస్ట్ విధానాలను తిప్పికొట్టాలి

ఆలేరురూరల్ : దేశంలో కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ఫాసిస్ట్ విధానాలను తిప్పికొట్టాలని పీవైఎల్ రాష్ట్ర అధ్యక్షుడు ఇందూరు సాగర్, రాష్ట్ర కార్యదర్శి ఎలగంటి రాజేందర్, టీపీటీఎఫ్ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మైస శ్రీనివాస్ అన్నారు. బుధవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని ఏఎస్‌ఆర్ గార్డెన్ ఏర్పాటు చేసిన ప్రగతిశీల యువజన సంఘాల(పీవైఎల్) ఐక్యత సభలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఆవునూరి మధు, కె.గోవర్ధన్, పీవైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ, రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు బండారు ఐలయ్య, జిల్లా కార్యదర్శి ఆర్.జనార్దన్, బేజాడి కుమార్, రమేష్, రవి, సిద్దేశ్వర్, భానుచందర్, తిరుపతి, ఇక్కిరి సహదేవ్, ఆర్.సీత, సుదర్శన్ పాల్గొన్నారు.

మెనూ చార్జీలు పెంచాలి

భువనగిరి : మార్కెట్ ధరలకు అనుగుణంగా మధ్యాహ్న భోజనం పథకం మెనూ చార్జీలను పెంచాలని కోరుతూ బుధవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బుధవారం డీఈఓ కార్యాలయ ఏడీ ప్రశాంత్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ మాట్లాడారు. ఈ నెల 27న ఒకరోజు వంటలు బంద్ చేసి కలెక్టరేట్ కార్యాలయం ఎ దుట నిర్వహించే కార్యక్రమాన్ని ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో శోభన్ రాబు, ముంతాజ్‌బేగం, నిర్మల, పా రిజాత, పుష్ప, గంగమ్మ, కృష్ణ, వెంకటేష్ పాల్గొన్నారు.

గిడుగు రామ్మూర్తి అడుగుజాడల్లో నడవాలి



నివాళులర్పిస్తున్న నాయకులు

మోత్కూరు : తెలుగు వాడుక భాష పితామహుడు గిడుగు వెంకటరామ్మూర్తి అడుగుజాడల్లో నడవాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మున్సిపల్ కేంద్రంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో బుధవారం గిడుగు రామ్మూర్తి వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు కలిమెల నర్సయ్య, నోముల రమేష్, బండారు వీరస్వామి, నర్సయ్య, ఆలె యాదయ్య, క్లెం పరమేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

నడిచి వెళ్లేది ఎలా..?

- రాకపోకలకు వీలులేకుండా ఫుట్‌పాత్‌ల ఆక్రమణలు
- పట్టణంలోని రహదారికి ఇరువైపులా వెలిసిన దుకాణాలు
- పట్టించుకోని అధికారులు



ఫుట్‌పాత్‌పై వెలిసిన దుకాణాలు



నల్లగొండకు వెళ్లే మార్గంలో ఫుట్‌పాత్‌ను ఆక్రమించి ఏర్పాటు చేసిన దుకాణాలు



ఫుట్‌పాత్‌పై ఏర్పాటు చేసిన టిఫిన్ సెంటర్

భువనగిరిటౌన్ : పట్టణ కేంద్రంలో రహదారికి ఇరువైపుల ఉన్న ఫుట్‌పాత్‌లు ఆక్రమణకు గురవుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా యథేచ్ఛగా ఫుట్‌పాత్‌లను ఆక్రమించి కొంతమంది వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. కూరగాయల నుంచి మొదలుకుని బట్టల, సెల్‌ఫోన్, చెప్పులు తదితర చిన్నచితకా వ్యాపారులు ఫుట్‌పాత్‌లనే తమ వ్యాపార అడ్డాలుగా మార్చుకుంటున్నారు. దుకాణాలకు సంబంధించిన సామాగ్రి ఫుట్ పాత్‌పై ఉంచడంతో పాటు షాపుల యజమానులు తమ వాహనాలకు పార్కింగ్ స్థ లాలుగా ఫుట్‌పాత్‌లను వాడుకుంటున్నారు. పెద్ద దుకాణం ఎదురుగా చిన్న డబ్బాలు ఏర్పాటు చేసి ఫుట్‌పాత్‌లను ఆక్రమించడంతో పాదచారులు నడవడానికి కనీస స్థ లం లేకుండా పోతోంది. షాపింగ్ సమయాల్లో ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కార్లు సైతం రోడ్లపై, ఫుట్‌పాత్‌లపై నిలపడంతో ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతున్నాయి. ముఖ్యంగా వాణిజ్య అవసరాలకు, ఆస్పత్రులకు వచ్చేవారు పడరాని పాట్లు పడుతున్నారు. ఇంత జరుగుతున్న అధికారులు ఎవరూ పట్టించుకోకపోవడంతో రోడ్లు వ్యాపార కేంద్రాలుగా మారుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఫుట్‌పాత్‌ల ను ఆక్రమణల నుంచి కాపాడాలని పలువురు కోరుతున్నారు.

మదర్ డెయిరీ ఆస్తులు అమ్మితే ఊరుకోం

- డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి



మాట్లాడుతున్న మహేందర్‌రెడ్డి

సాక్షి, యాదాద్రి : మదర్ డెయిరీ ఆస్తులను అమ్మితే ఊరుకోమని డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం భువనగిరిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మదర్ డెయిరీ ఆస్తులు అమ్మకం వెనుక కుట్ర దాగి ఉందన్నారు. డెయిరీ ఆస్తుల అమ్మకాలను అడ్డుకోవడానికి న్యాయ పోరాటం చేస్తామన్నారు. నష్టాల్లో ఉన్న మదర్ డెయిరీని ఆదుకోవడానికి ప్రభుత్వం నుంచి గ్రాంట్లు తెస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యలు ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. నాలుగు నెలలుగా పాల బిల్లులు రాక రైతులు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారన్నారు. చైర్మన్ విధానాల వల్లే డెయిరీ నష్టపోతుందని విమర్శించారు. సమావేశంలో రైతుబంధు సమితి జిల్లా మాజీ కో ఆర్డినేటర్ కొలుపుల అమరేందర్, యాదగిరిగుట్ట మాజీ ఎంపీపీ గడ్డమీది రవీందర్, వాసాలమర్రి మాజీ ఎంపీటీసీ పలుగుల నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

చౌటుప్పల్ : విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా పలు విద్యుత్ సబ్‌స్టేషన్‌ల పరిధిలో గురువారం ఉదయం 9గంటల నుంచి 11గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ సతీష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. చౌటుప్పల్, తాళ్లసింగారం, లక్కారం, జైకేసారం సబ్‌స్టేషన్ పరిధిలో నేలపట్ల, జైకేసారం, అస్నానిగూడెం, వలిగొండ మండలం వర్కట్‌పల్లి సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి కృషిచేస్తా

- ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



యాదగిరిగుట్ట : వాటర్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న విప్ బీర్ల అయిలయ్య

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో తాగు నీటి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. యాదగిరిగుట్ట మున్సిపాలిటీలోని 12వ వార్డులో అమృత్ పథకం కింద రూ.2కోట్లతో నిర్మాణం చేయనున్న 12లక్షల లీటర్ల వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులకు బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఎరుకల సుధా హేమేందర్, మున్సిపల్ కమిషనర్ అజయ్ కుమార్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ చైతన్య రెడ్డి, కౌన్సిలర్ దండబోయిన్ అనిల్ పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

ఆలేరురూరల్ : క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. బుధవారం ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో కాంగ్రెస్ నాయకులు భీమగాని సంతోష్, గాదె సోమిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రీడా పోటీల ముగింపు సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు క్రీడల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీప్రసాద్‌రెడ్డి, మాజీ ఎంపీపీ అశోక్, కొంద్రాజు వెంకటేశ్వర్లు, ఎజాజ్, తుంగ కుమార్, విజేందర్ రెడ్డి, మైసయ్య, నర్సింహులు పాల్గొన్నారు.

వైభవంగా మల్లికార్జునస్వామి కల్యాణ మహోత్సవం



కల్యాణ మహోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు

రామన్నపేట : మండలకేంద్రంలోని శ్రీ భ్రమరాంభ సమేత మల్లికార్జునస్వామి దేవాలయ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం స్వామి వారి కల్యాణాన్ని కనులపండువగా నిర్వహించారు. మహిళలు వడిబియ్యం పోశారు. ఒగ్గుకళాకారుల బృందం స్వామివారి దివ్య చరిత్రను వినిపించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఆలయ నిర్వహకుడు బెక్కం నిఖిల్ స్వామి, మఠం శశిధర్, వీరమహేశ్వర అర్చకబృందం ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. వేడుకల్లో బెక్కం నర్సింహ, మధు రాములమ్మ, ఉదయశ్రీ, అత్తి మల్లికార్జున్, అరె శ్రీను, రామిని కృష్ణమూర్తి, గరిక భార్గవి, ఓర్సు యా దయ్య, వెంకన్న, యాదగిరి, రాంరెడ్డి, రమేష్, శ్రీనివాస్‌రెడ్డి, నర్సిరెడ్డి పాల్గొన్నారు.

భక్తిభావం పెంపొందించుకోవాలి

ప్రతిఒక్కరూ భక్తిభావం పెంపొందించుకోవాలని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. భ్రమరాంభ సమేత మల్లికార్జునస్వామి దేవాలయ వార్షికోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట మాజీ సర్పంచ్‌లు గోదాసు శిరీషాపృథ్వీరాజ్, ఉప్పు ప్రకాష్, జినుకల ప్రభాకర్, ఎండీ జమీరొద్దిన్, ఎంతోష్‌కుమార్, జెల్ల వెంకటేశం, సాల్వేరు లింగం, కోట సుధాకర్, మోటె రమేష్, గొలుసుల ప్రసాద్, మాంద్ర నరేష్ , సుక్క శ్రవన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణాన్ని చెడగొట్టొద్దు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి

భువనగిరిటౌన్: యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రశాంత వాతావరణం ఉందని, దానిని చెడగొట్టొద్దని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు హితవు పలికారు. బుధవారం ఆయన భువనగిరిలో విలేకరులతో మాట్లాడారు. మూసీ పునరుజ్జీవనాన్ని ఏటీఎం అంటూ ఎమ్మెల్సీ కవిత మాట్లాడటాన్ని ఆయన తప్పుబట్టారు. మూసీకి పునరుజ్జీవనానికి సంబంధించి ఇంకా డీపీఆర్ కూడా పూర్తి కాలేదని, అప్పుడే ఏటీఎం అని ఎలా అంటారని ప్రశ్నించారు. బీఆర్‌ఎస్ హయాంలో పేదలకు ఒక్క రేషన్‌కార్డు, ఒక ఇల్లు కూడా ఇవ్వలేదని విమర్శించారు. ఈర్షతో ప్రతిపక్షాలు కావాలని గ్రామ సభలకు అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్‌ఎస్ పార్టీ మూసీ ప్రక్షాళన చేస్తానని చెప్పి చేయలేదని, తాము ఆ ప్రయత్నం చేస్తుంటే ఎందుకు అడ్డుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కవిత ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారని విమర్శించారు. సమావేశంలో టీపీసీసీ సభ్యుడు తంగళ్లపల్లి రవికుమార్, నర్సింహాచారి, నరేష్, పవన్ ఉన్నారు.

సంక్షిప్త సమాచారం

విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలి

రామన్నపేట : విద్యార్థులు చదువులో రాణించి ఉన్నతస్థాయికి ఎదగాలని విపంచి ఫౌండేషన్ చైర్మన్ అనుముల శ్రీనివాస్ అన్నారు. మండలంలోని ఇంద్రపాలనగరం ఉన్నత పాఠశాల విద్యార్థులకు బుధవారం విపంచి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాయల్ అట్లాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పుస్తకాల దాతలు వెలకుర్తి కుమారచారి, నర్సింహాచారి, చంద్రశేఖరచారి, సువర్ణాచారి ఉపాధ్యాయులు సైదులు, శ్రీనివాస్‌రెడ్డి, వేణు, అశోక్, అల్వాల్‌రెడ్డి, నిర్మల, లింగాచారి, పెంటయ్య, లక్ష్మీప్రసన్న, గీత మణి పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత

రామన్నపేట : మండలంలోని కక్కిరేణి ప్రాథమిక పాఠశాల నుంచి గురుకుల ప్రవేశ పరీక్షకు హాజరవుతున్న విద్యార్థులకు బుధవారం ఆసరా ఫౌండేషన్ అధ్యక్షుడు మేడి హరికృష్ణ స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గోపాల్ రెడ్డి, కృష్ణ, స్వర్ణలత, సైదులు పాల్గొన్నారు.

న్యూ ఇయర్ క్యాలెండర్ ఆవిష్కరణ

భువనగిరి : తెలంగాణ ప్రొగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన డైరీ, క్యాలెండర్‌ను బుధవారం డీఈఓ సత్యనారాయణ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు సతీష్‌కుమార్, ప్రధాన కార్యదర్శి వీరభద్రం, సత్యనారాయణరెడ్డి, రాష్ట్ర నాయకులు వెంకట్‌రెడ్డి, పరిపూర్ణచారి, సత్తిరెడ్డి పాల్గొన్నారు.

మోకాళ్లపై కూర్చొని నిరసన

రాజాపేట : మండలానికి కాళేశ్వరం జలాలను 15వ ప్యాకేజీ ద్వారా అందించాలని కోరుతూ సాగు జలాల సాధన జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం మోకాళ్లపై కూర్చుని నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ కాకళ్ల ఉపేందర్, చల్లూలపల్లి లక్ష్మణ్, నాగపురి పుల్లయ్య, ఎండీ సలావుద్దీన్, కృష్ణ, రైతులు పాల్గొన్నారు.

మహా ప్రదర్శనను జయప్రదం చేయాలి

భువనగిరిటౌన్ : జిల్లా కేంద్రంలో ఈ నెల 27న వేల గొంతులు లక్షల డప్పుల సన్నాహాక మహా ప్రదర్శన విజయవంతం చేయాలని దళిత సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ భవన్ ఎస్సీ, ఎస్టీ, బీసీ నాయకుల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఇటుకల దేవేందర్, బట్టు రామచంద్రయ్య, సిర్పంగా శివలింగం, దుబ్బ రామకష్ణ మాదిగ , దర్గాయి హరిప్రసాద్ ఉన్నారు.

నిత్యావసర సరుకుల అందజేత

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని అంగడీ బజార్‌లో ఇంట్లో సిలిండర్ పేలి మెండె అండాలు ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. బుధవారం శ్రీ రాజమాత ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్ప్రెడింగ్ హ్యాపినెస్ షిప్రా సహకారంతో గ్యాస్ స్టవ్, బియ్యం, నిత్యావసర సరుకులను బాధిత కుటుంబానికి ప్రొబెషనరీ ఎస్ఐ ఎండీ.సోహెల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజమాత ఫౌండేషన్ అధ్యక్షుడు ఉదయ్‌కుమార్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు మనోజ్‌రెడ్డి, వెంకట్‌నారాయణరెడ్డి, మంగమ్మ, టీమ్ సభ్యులు మోతె రాధాకిషన్ రెడ్డి, లు దబ్బెటి సోంబాబు గౌడ్, కారుపోతుల వెంకన్న, అవిశెట్టి యాదగిరి పాల్గొన్నారు.

దివీస్ సేవలు అభినందనీయం

వలిగొండ : గ్రామాభివృద్ధికి దివీస్ పరిశ్రమ అందిస్తున్న సేవలు అభినందనీయమని జాలుకాల్వ పంచాయతీ కార్యదర్శి అపర్ణ అన్నారు. మండలంలోని జాలుకాల్వలో దివీస్ ఆధ్వర్యంలో నిర్మించనున్న అంగన్‌వాడీ భవన నిర్మాణానికి బుధవారం శంకుస్థాపన చేశారు. పిలాయిపెల్లి కాల్వలో పేరుకుపోయిన గుర్రపుడెక్క ఆకు తొలగింపు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మద్దెల సందీప్ కుమార్, నరేందర్ రెడ్డి, దివీస్ ప్రతినిధులు సాయి కృష్ణ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

యాదగిరిగుట్ట: వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని యాదగిరిగుట్ట ట్రాఫిక్ సీఐ కృష్ణ అన్నారు. నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్రం నల్లగొండ జిల్లా కోఆర్డినేటర్ ప్రవీణ్‌కుమార్, రిటైర్డ్ పీఈటీ పూల నాగయ్య, బీజేపీ పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్, పులెపాక అంబేద్కర్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయి

- ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి



భువనగిరిటౌన్ : వార్డు సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి



యాదగిరిగుట్ట : వార్డు సభలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



మోత్కూరు : ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలిస్తున్న వీరారెడ్డి



బీబీనగర్ : రాఘవాపురంలో దరఖాస్తులు పరిశీలిస్తున్న కలెక్టర్ హనుమంతరావు

భువనగిరిటౌన్ : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని హైదరాబాద్ చౌరస్తా, ఆర్బీనగర్ పార్కులో ఏర్పాటు చేసిన మున్సిపల్ వార్డు సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాగా మున్సిపాలిటీలో నాలుగు పథకాలు అమలు అవుతున్నట్లు చెప్పొద్దని కేవలం రెండు పథకాలు అమలు చేస్తున్నట్లు చెప్పాలని బీజేపీ పట్టణ శాఖ అధ్యక్షుడు రత్నపురం బాలరాం అన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి ఉపాధి హామీ పనులకు లింక్ చేయడంతో మున్సిపాలిటీ ప్రజలు ఈ పథకం కోల్పోతున్నారన్నారు. దీంతో కాంగ్రెస్, బీజేపీ నాయకుల మధ్య కొద్ది సేపు వాగ్వాదం జరిగింది. అధికారులు కలుగజేసుకుని నచ్చజెప్పడంతో గొడవ సద్దుమణిగింది. వార్డు సభల వద్ద పకడ్బందీగా పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. సమావేశంలో భువనగిరి ఆర్డీఓ కృష్ణారెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

పైరవీలకు తావులేకుండా లబ్ధిదారుల ఎంపిక : ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

యాదగిరిగుట్ట: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టనున్న నాలుగు పథకాల్లో ఎలాంటి పైరవీలకు తావులేకుండా లబ్ధిదారుల ఎంపిక చేస్తున్నామని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. మున్సిపాలిటీలోని 5వ వార్డులో బుధవారం నిర్వహించిన వార్డు సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ చైతన్యరెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ ఎరుకల సుధా, డీఆర్‌డీఏ నాగిరెడ్డి, కౌన్సిలర్లు గుండ్లపల్లి వాణి భరత్‌గౌడ్, గౌళికార్ అరుణ రాజేష్, సరోజ హరీష్, సీస విజయలక్ష్మీ కృష్ణగౌడ్, బందారపు బిక్షపతి, కమిషనర్ అజయ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

కొనసాగుతున్న గ్రామ సభలు

భువనగిరి : మండలంలోని కూనూరు, అనాజీపురం, బాలంపల్లి, చీమలకొండూరు, బస్వాపురం,పెంచికల్ పహాడ్ గ్రామాల్లో బుధవారం గ్రామ సభలు నిర్వహించారు. లబ్దిదారుల ఎంపికలో పారదర్శకంగా లేదని పలువురు అధికారులను నిలదీశారు.

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని తాళ్లగూడెం , బాహుపేట, చిన్నగౌరాయపల్లి, ధర్మారెడ్డిగూడెం, కమతగూడెం, పెద్దకందుకూరు గ్రామాల్లో బుధవారం గ్రామసభలు నిర్వహించారు. బాహుపేట గ్రామంలో లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు ఉన్నాయని గ్రామస్తులు అధికారులతో వాగ్వాదానికి దిగారు. తాళ్లగూడెం గ్రామంలో రేషన్‌కార్డులు కేవలం కాంగ్రెస్ నాయకులకు మాత్రమే వచ్చాయని ఆరోపిస్తూ పలువురు గ్రామస్తులు అధికారులను నిలదీశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీఓ నవీన్‌కుమార్, ఎంపీఓ సలీం, డీటీ నర్సింహారావు, ఏఓ సుధారాణి, ఏఈవోలు పాల్గొన్నారు.

మోటకొండూర్: మండలంలోని తేర్యాల, చామాపూర్, ఇక్కుర్తి, గిరిబోయినగూడెం, కాటపల్లి గ్రామాల్లో బుధవారం ప్రజా పాలన గ్రామ సభలను నిర్వహించారు. అనర్హులను ఎంపిక చేశారని పలువురు గ్రా మస్తులు అధికారులను నిలదీశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శాంతిలాల్, ఎంపీడీఓ ఇందిర, రమాదేవి, జయమ్మ, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

రామన్నపేట : మండలంలోని జనంపల్లి, నిధానపల్లి, సూరారం, శోభనాద్రిపురం, ఉత్తటూరు, కొత్తగూడెం గ్రామాల్లో బుధవారం గ్రామసభలను నిర్వహించారు. గ్రామ సభలో ప్రత్యేక అధికారి రాఘవరెడ్డి, తహసీల్దార్ సి.లాల్‌బహదూర్‌శాస్త్రి, ఎంపీడీఓ యాకుబ్‌నాయక్ ఏఈలు గాలయ్య, రాఘవ, ఎజాజ్ అలీఖాన్ పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని గుడిమల్కాపురం, జనగాం, చిల్లాపురం, లచ్చమ్మగూడెం, పల్లగట్టుతండా, కంకణాలగూడెం, మల్లారెడ్డిగూడెం, మహ్మదాబాద్ గ్రామాల్లో బుధవారం ప్రజా పాలన గ్రామా సభలు నిర్వహించారు. గుడిమల్కాపురం గ్రామంలో అర్హులు జాబితా వెల్లడించాలని అధికారులను నిలదీశారు. కార్యక్రమాల్లో మండల ప్రత్యేకాధికారి జయశ్రీ, ఆర్డీఓ శేఖర్‌రెడ్డి. తహసీల్దార్ కృష్ణ, ఎంపీడీఓ ప్రమోద్‌కుమార్, ఏఓ వర్షిత్ రెడ్డి, ఎంపీఓ నర్సింహరావు, శ్రీను పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండలంలోని లక్ష్మీతండా, రంగాపూర్, గోవింద్‌తండా, పిల్లిగుండ్ల తండా, మేడిపల్లి, రంగాపూర్, బోయిన్‌పల్లి, మునీరాబాద్, హాజీపూర్, గ్రామాల్లో బుధవారం గ్రామ సభలు నిర్వహించారు. ఆయా గ్రామ సభల్లో నోడల్ అధికారి జ్యోతికుమార్, తహసీల్దార్ శ్రీనివాస్‌రావు, ఎంపీడీఓ రాజాత్రివిక్రమ్, ఎంపీఓ మాలిని, ఇరిగేషన్ డీఈఈ కవిత, ఆర్ఐ వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : మున్సిపాలిటీ పరిధిలో వార్డు సభలు , మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం గ్రామ సభలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్ అంజిరెడ్డి, ఎంపీడీఓ సత్యాంజనేయ ప్రసాద్, కార్యదర్శులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ రూరల్: మండలం గుండ్లబావి, తుప్రాన్‌పేట, ధర్మోజీగూడెం, మసీదుగూడెం, దామెరా, అల్లాపురం, నేలపట్ల, పెద్దకొండూర్ గ్రామాల్లో బుధవారం గ్రామ సభలు నిర్వహించారు. తుప్రాన్‌పేటలో జరిగిన గ్రామసభను చౌటుప్పల్ ఏసీపీ మధుసూదన్‌రెడ్డి పరిశీలించారు.

అడ్డగూడూరు : మండలంలోని చౌల్లరామారం, వేల్దేవి, గోవిందాపురం, గట్టుసింగారం, డి.రేపాక గ్రామాల్లో బుధవారం గ్రామ సభలు నిర్వహించారు. డి.రేపాక గ్రామ సభలో పలువురు తమ పేర్లు జాబితాలో లేవని అధికారులను ప్రశ్నించారు. కార్యక్రమంలో మండలస్పెషల్ అధికారి కృష్ణ, తహసీల్దార్ శేషగిరి రావు, ఎంపీడీఓ శంకరయ్య, ఏఓ పాండురంగాచారి, ఎస్ఐ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : మండలంలోని ముశిపట్ల గ్రామంలో జరుగుతున్న ప్రజా పాలన గ్రామ సభను బుధవారం రెవెన్యూ అదనపు కలెక్టర్ బి.వీరారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం వచ్చిన దరఖాస్తులను యాప్‌లో పరిశీలించారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ పి.అనూష, మండల స్పెషల్ ఆఫీసర్ పి.యాదయ్య, తహసీల్దార్ కె.రాంప్రసాద్, అధికారులు ఏఈఓ వేణు, టెక్నికల్ అసిస్టెంట్ ఫరీదొద్దిన్, యాదగిరి, ఇంద్రకుమార్, పంచాయతీ కార్యదర్శి క్రాంతికుమార్ ఉన్నారు. పాటిమట్లలో జరిగిన ప్రజా పాలన గ్రామ సభలో గ్రామ ప్రత్యేకాధికారి వడ్డేమాన్ కీర్తి , ఎంపీడీఓ బాలాజీ, ఏఈఓ ముప్పిడి అశోక్, జూనియర్ అసిస్టెంట్ మౌనిక పాల్గొన్నారు.

మోత్కూరు : మున్సిపల్ పరిధిలోని 3, 4, 6, 10 వార్డు సభలను బుధవారం వార్డు సభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవిత, కమిషనర్ సి.శ్రీకాంత్, కౌన్సిలర్లు లెంకల సుజాత, ఎర్రవెల్లి మల్లమ్మ, వనం స్వామి, బొడ్డుపల్లి కళ్యాణ్‌చక్రవర్తి, క్లస్టర్ ఆఫీసర్లు ప్రభాకర్, కిరణ్, శ్రవణ్, వార్డు ఆఫీసర్లు వెంకటేష్, మహేష్, రమేష్, నర్సింహ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పల్లెర్ల, పల్లెపహాడ్, కూరెల్ల, మొదుగుకుంట, మొరిపిరాల, పోతిరెడ్డిపల్లి గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. మొరిపిరాల, మొదుగుకుంట గ్రామసభలను అదనపు కలెక్టర్ వీరారెడ్డి పరిశీలించారు.

పేరు రాలేదని నిలదీత

అన్ని అర్హతలు ఉన్నప్పటికీ ఇందిరమ్మ ఇళ్ల అర్హుల జాబితాలో తన పేరు రాలేదని వనం మంజుల బుధవారం మండలంలోని కూరెల్ల గ్రామ సభలో అధికారులను నిలదీసింది. ఇల్లు కట్టుకోవడానికి స్థలం ఉన్నప్పటికీ ఇళ్ల జాబితాలో పేరు రాలేదని ఆవేదన వ్యక్తం చేసింది. ఇదే గ్రామానికి చెందిన సోమనబోయిన పద్మ-వెంకటేష్ దంపతులకు కూడా ఇందిరమ్మ ఇళ్ల అర్హుల జాబితాలో పేరు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

వలిగొండ : మండలంలోని గోపరాజుపల్లి, పులిగిల్ల , సంగెం, నాగారం గ్రామాల్లో బుధవారం గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా పథకాల అర్హుల జాబితాలో తమ పేర్లు లేవని అధికారులను నిలదీశారు. అదేవిధంగా మాందాపురం, టేకుల సోమారం, ముద్దాపురం, లోతుకుంట, ఎం. తుర్కపెల్లి, కేర్చుపెల్లి, గురునాథ్‌పల్లి గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. గ్రామ సభల్లో మండల ప్రత్యేక అధికారి జగన్నాథం, ఎంపీడీఓ జితేందర్ రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఏఓ అంజనీదేవి, ఆర్ఐలు మనోహర్, కరుణాకర్ రెడ్డి పాల్గొన్నారు.

గుండాల : మండలంలోని బండకొత్తపల్లి, తుర్కలశాపురం, సీతారాంపురం, అంబాల, వెల్మజాల గ్రామాల్లో బుధవారం ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జలకుమారి, ఎంపీడీఓ శంకరయ్య, ఏఈ ఆనంద్, పరమేశ్వర్, డిప్యూటీ తహసీల్దార్ నీలిమ పాల్గొన్నారు.

బీబీనగర్: మండలంలోని నెమురగొముల, రాఘవాపురం, పడమటిసోమారం, జమీలాపేట, భట్టుగూడెం గ్రామాల్లో బుధవారం గ్రామ సభలను నిర్వహించారు. నెమురగొముల గ్రామంలో పథకాల లబ్ధిదారుల ఎ ంపిక జాబితాలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ బీఆర్‌ఎస్ నాయకులు గ్రామ సభను అడ్డుకున్నారు. అధికారులు, కాంగ్రెస్ నాయకులతో వాగ్వాదానికి దిగారు. రాఘవాపురంలోని గ్రామసభను పరిశీలించేందుకు వచ్చిన కలెక్టర్ హనుమంతురావును బీఆర్‌ఎస్ నా యకులు పలు అభ్యంతరాలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీధర్, ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి, పాల్గొన్నారు.

రాజాపేట : మండలంలోని సింగారం, జాల, నర్సాపురం, నెమిల, బసంతపురం, సోమారం గ్రామాల్లో బుధవారం ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహించారు. సింగారం, జాల గ్రామాల్లో పలువురు తమ పేర్లు జాబితాలో లేవని అధికారులను నిలదీశారు. గ్రామ సభల్లో మండల ప్రత్యేకాధికారి శ్యాంసుందర్, ఎంపీడీఓ నాగవేణి, ఎంపీఓ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలోని 2, 5, 8, 14, 16వ వార్డుల్లో బుధవారం వార్డు సభలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, మున్సిపల్ కమిషనర్ కె.నర్సింహ రెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

లబ్ధిదారుల జాబితా ఫైనల్ కాదు

భూదాన్‌పోచంపల్లి : గ్రామసభలో చదువుతున్న పేర్లు కేవలం ముసాయిదా జాబితాలోని పేర్లు మాత్రమేనని, లబ్ధిదారుల ఫైనల్ జాబితా కాదని అధికారులు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని కనుముకుల, దంతూర్, వంకమామిడి, ధర్మారెడ్డిపల్లి, జూలూరు, పెద్దగూడెం గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. తమపేర్లు రాలేదని అధికారులతో వాగ్వాదానికి దిగారు. కార్యక్రమంలో ఎంపీడీఓ భాస్కర్, ఇన్‌చార్జ్ తహసీల్దార్ నాగేశ్వర్‌రావు, ఏఓ శైలజ, ఆర్ఐ వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాక మల్లేశ్, సామ మధుసూదన్‌రెడ్డి, సామ మోహన్‌రెడ్డి, శంకరయ్య, పడమటి భూపాల్‌రెడ్డి, మన్నెం వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

సంస్థాన్ నారాయణపురం: ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని డీఈఓ సత్యనారాయణ అన్నారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు బుధవారం రిలయబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.1.50లక్షలు విలువ గల అల్పాహారం, పరీక్ష ప్యాడ్లు, పెన్నులను అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ మేనేజింగ్ తుపాకుల రవిని సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ గోలి శ్రీనివాస్, సుక్క సుదర్శన్, హెచ్ఎంలు రమాదేవి, ఉషారాణి, హనమంత్, ఉదయ, నరసింహారెడ్డి తదితరలున్నారు.

విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి

వలిగొండ : విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం అభ్యర్థి పులి సర్వోత్తం రెడ్డి అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని పలు పాఠశాలల ఉపాధ్యాయులను కలిసి వచ్చే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓట్లు వేసి తనను ఎమ్మెల్సీ గా గెలిపించాలని కోరారు. అనంతరం న్యూఇయర్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బందారపు లింగ స్వామి, తెల్కలపెల్లి పెంటయ్య, వెంకట్ రెడ్డి, రాజశేఖర్, లక్ష్మణ్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

ధర్నాను జయప్రదం చేయాలి

చౌటుప్పల్ : ట్రిపుల్‌ఆర్ అలైన్‌మెంట్‌ను మార్చాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 25 కలెక్టరేట్ ఎదుట నిర్వహించనున్న మహా ధర్నాను జయప్రదం చేయాలని ట్రిపుల్‌ఆర్ భూ నిర్వాసితుల ఐక్య వేదిక కన్వీనర్, చౌటుప్పల్ సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి కోరారు. బుధవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ ధ ర్నాకు బాధితులు హాజరుకావాలన్నారు. ఆయన వెంట నిర్వాసితుల ఐక్యవేదిక ప్రతినిధులు బూరుగు కృష్ణారెడ్డి, గుజ్జుల సురేందర్‌రెడ్డి, రాములు, జాల వెంకటేష్, మల్లేష్, ప్రకాష్‌రెడ్డి, జాల శ్రీశైలం, వల్లూరి బోవయ్య, దశరథ తదితరులు ఉన్నారు.